# Namaste Telangana

## ముగిసిన గ్రూప్-2 దరఖాస్తుల గడువు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌కు దరఖాస్తు గడువు సోమవారంతో ముగిసింది. సుమారు ఎనిమిది లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. 439 ఖాళీలతో గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడినపుడు (నోటిఫికేషన్ నంబర్ 20/2015) 5,64,431 దరఖాస్తులు వచ్చాయి. అనుబంధంగా విడుదల చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌కు ఈ నెల 23 నాటికి లక్షా 83వేల దరఖాస్తులు వచ్చాయి. అయితే గడువును పొడిగించడంతో మరి కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. 1032 ఖాళీలకు నిర్వహించనున్న గ్రూప్ 2 కొలువులకు నవంబరు 11, 13 తేదీల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహించనున్న సంగతి తెలిసిందే.